# "అనాహ్వాం"

-వేమూరి బాలసరస్వతి

నా స్నేహితుడు న్యూరో సర్జన్‌గా ట్రాన్స్‌ఫర్ అయి వచ్చాడని తెలిసి వాణ్ణి చూద్దామని హాస్పిటల్‌కి వెళ్ళాను. న్యూరాలజీ డిపార్టుమెంటు లోకి అడుగుపెడ్తూనే ఆశ్చర్యపోయాను మావాడి చెంపలు చెంగుతో అద్దుతోంది ఒకామె పెర్మిషన్ లేకుండా వాడి గది లోకిరావటం నానేరం. పైగా వెంటనే వెనక్కి వెళ్ళిపోకుండా అలా నిలబడిపోవటం.........నన్ను చూసి ఆమె బయటికి వెళ్ళిపోయింది మావాడు వేచి వచ్చి నన్ను వాటేసుకున్నాడు. వాడి పెదవులమీద చిరునవ్వు! కానీ వాడి కళ్ళు రెండూ తుఫాను విజృంభణకి సిద్ధంగావున్నాయి. "రవీ!" అన్నాను ఆశ్చర్యంగా

ఇంతలో బెల్ మోగింది. "ఎస్" అన్నాడు రవి నాకు దూరంగా జరుగుతూ.

"గుడ్ మార్నింగ్ డాక్టర్!" ఒక కుర్రడాక్టరు చిరునవ్వుతో లోపలికి వచ్చాడు. చిరునవ్వు డాక్టరుకి భగవంతుడు ఇచ్చినవరమా!

"గుడ్ మార్నింగ్! టేక్ యువర్ సీట్" కుర్చీ చూపించాడు రవి. థ్యాంక్యూ డాక్టర్!...... చూడండి ఒక యాక్సిడెంట్ కేస్ వచ్చింది"

"ఆఁ...యాక్సిడెంట్ కేసా!" రవి ఆతురతతో గుమ్మంవైపు చూశాడు. "ఆ కేసు మీకేఇవ్వాలని తీసుకువచ్చాం సీరియస్ యాక్సిడెంట్... లోపలికి తీసుకురమ్మంటారా డాక్టర్."

డాక్టర్; స్ట్రెచర్‌ని తోసుకువచ్చే వాళ్ళూ అంతాకలిసి ఎనిమిది మంది దాకావున్నారు. వాళ్ళంతా స్ట్రెచర్‌ని లోపలికి తీసుకువచ్చారు. రవి గబగబా స్ట్రెచర్ వైపు నడిచి దానిపక్కనే ఆగిపోయాడు స్ట్రెచర్‌లో రక్తం మడుగులో ఒక ఐదేళ్ళపాప నిర్జీవంగా పడివుంది. తలకి పెద్దదెబ్బ తగిలినట్టుంది ఫస్టుఎయిడ్ చేసినట్టున్నారు తలకి చిన్నకట్టుకట్టారు అయినారక్తంఇంకా కారుతూనేవుంది. వాళ్ళకి చేతులకి కూడా దెబ్బలు తగిలినట్టున్నాయి వాటిరక్తంతో పాపబట్టలు ఎఱ్ఱగా అవుతున్నాయి.

రవి ఆపాపబుగ్గలు తడిమాడు నేను ఇంటిదగ్గర కలుస్తానని చెప్పి ఎడ్రస్ వున్న విజిటింగ్ కార్డు ఒకటి రవిటేబుల్ మీదవున్న దానిని తీసుకుని వచ్చేశాను

రాత్రి అవుతున్నా రాలేదు రవి అడ్రస్‌నుబట్టి రవి ఇల్లు వెతుక్కుని గుర్తుపట్టి వచ్చినవాణ్ణి అలావుడిపోయాను. ఇంట్లో వంటవాడు; ఇంటి బయట గూర్ఖా వాడూతప్ప ఎవరూ కనిపించలేదు నాకు చివరికి విసుగుపుట్టి హాస్పిటల్‌కి ఫోన్‌చేశాను రవి మాట్లాడాడు. వెంటనే ఇంటికి వస్తున్నానని చెప్పాడు

వాడు ఇంటికివచ్చాక వదిలిపోయిన వాడిముఖంచూడలేకపోయాను, కోటు కూడా విప్పలేదు చాలా బిజీగా వున్నట్టున్నాడు!

రవిని స్నానంచేసి బట్టలు మార్చుకు రమ్మన్నాను ఇష్టంలేనట్టుగా కనిపించినా నామాట కాదనలేక లోపలికి వెళ్ళాడు.

డాక్టర్సు పైకి ఎంతదర్జాగా కనిపిచుతారో ఆ తెల్లకోటులో! కానీ ఆ కోటు వెనక ఎంతఅలసట!

కాస్సేపటికి బాల్కనీలో కూర్చున్న నాదగ్గరకు వచ్చాడు రవి. అప్పటికి వీలయింది నాకు వాణ్ణి కుశల ప్రశ్నలు వేయటానికి "అమ్మ ఏదిరా రవీ?" అనడిగాను అన్నిఏళ్ళ స్నేహంలోనూ క్షణం కూడా రవిని విడిచి జానకమ్మ; జానకమ్మని విడిచి రవీ వుండటం నేను చూడలేదు వాళ్ళ జీవితాల్లో వాళ్ళిద్దరే ఒకరికొకరుతోడు! రవి పసిగుడ్డుగా వున్నప్పుడే వాడితండ్రియాక్సిడెంటులో మెదడుకి దెబ్బతగిలి, గాయం తగ్గినా మనషుల్లో పడలేకపోయాడు. సొంత భార్యని; బిడ్డని గుర్తుపట్టలేకపోయాడు కొన్నాళ్ళు అలా శారీరకంగా అతడు; మానసికంగా జానకమ్మ, నరకయాతన అనుభవించక విముక్తి పొందాడు. మాతృప్రేమకి లొంగిపోయిన జానకమ్మ; రవికోసం జీవచ్ఛవంలా వుండిపోయింది తనలోనికడలిపొంగుని అణచివేసి రవిని తీర్చిదిద్దింది ఆమె వంచపాణ్ణాలూ రవే! తన భర్తలా ఎవరూ కాకుండా వుండాలని కొడుకుని కావాలని డాక్టర్ చేసింది కావాలని న్యూరోలజీలో స్పెషలైజ్ చేయించింది. యాక్సిడెంట్ కేసు వచ్చిందని తెలిస్తే చాలు మెదడుకేమీ ప్రమాదం జరక్కుండా చూడమని కొడుకుని హెచ్చరించేది పిచ్చివాళ్ళకేసు తీసున్నావున్నా

[తరువాయి 18వ పుటలో]

## —అనూహ్యం

[7వ పుట నుండి]

యని తెలుస్తేచాలు అమాంతం ఆ కేసు లన్నీ కొడుకు దగ్గరకు రప్పించేది రవి మొదట్లో ఆమె చేష్టలు చూసి ఆమెకు మతిచలించలేదుగదా అని భయపడిపో యాడు. కానీ ఒక వయస్సు వచ్చాక అవగాహన చేసుకునే మనస్సు వికశిం చాక ఆమే తన వేదన కొంత కుముందుం చింది తల్లి ధ్యేయాన్ని నెరవేరుస్తానని ఆమెకి అప్పటికప్పుడు ప్రమాణం చేసే వాడు రవి ఆ పట్టుదలవల్లే ఆ ప్రమా ణంవల్లే ఇంత పెద్దడాక్టరై ఇంత పేరు ప్రతిష్ఠలు పొందగలిగాడు మరి!

తెలివి తెచ్చుకుని చూసేసరికి రవి అక్కడలేడు. వులిక్కిపడి లేచి వాణ్ణి వెతుక్కుంటూ వాడిగదిలోకి వెళ్ళాను రవి దిండులో తల దూర్చుకుని వెక్కు తున్నాడు. నేను గబగబా వాడిదగ్గరకు వెళ్ళి నావైపు తిప్పుకున్నాను. వాడు నా వొళ్ళో తల దూర్చేసుకున్నాడు. కాస్సేపు అలా వాడివీపు: తల నిమురు తూండిపోయాను. అప్పుడు చూశాను వాణ్ని బాగా తీసేశాడు ఎప్పుడూ హాస్పిటల్ గొడవేకాబోలు! ఆమాత్రం ఆరోగ్యాన్ని చూసుకోకపోతే ఎలా బాబూ!

లోపలున్న బరువంతా బయటికి వచ్చేశాక "బాధని అలా లోలోపల దాచుకుని కుళ్ళిపోతా వేంరా? నాకు చెప్పు ఇదేనా మనస్నేహానికి పర్యవసా నం?'' అనడిగాను నెమ్మదిగా.

"నీతో స్నేహాన్ని నేనిప్పుడు అర్థిస్తానురా'' రవి అన్నాడు జీరబో యినగొంతుతో.

'నేను చచ్చిపోయాననుకున్నావా?' వాడిమాటలు వినిపించుకోకుండా అంటు న్ననా నోరుమూసేశాడు వాడు.

"నేను తప్పుచేశానురా'' తలవంచు కుని అన్నాడు మెల్లిగా.

"ఒరేయ్! తప్పుచేయని మనిషిని చూపించరా'' కోపంగా అన్నాను

''నీకు తెలియదురా, నా తప్పు... నాతప్పుని భగవంతుడు క్షమించడు''

"అప్పుడసలు మనిషికి మనుగడే వుండదు తెలుసా?''

నీకు తెలియదురా. నీకు తెలియదు!

నిజమే. అసలు అర్హత లేకుండా అడ గటం నాదే బుద్ధితక్కువ

అలాఅంటే వాడు ఇంకా బాధపడ తాడని తెలిసినవాడినుండి నిజాన్ని వెళ్ళగక్కించి వాడిమానసిక సంక్షోభ నుండి వాణ్ని రక్షించాలని అలా అన్నాను కావాలని చెప్పుకునే వాళ్ళు దగ్గర ఎవరూ లేక వాడిమనస్సు నలిగి పోతోంది!

రవి కాస్సేపటిదాకా ఏమీ మాట్లా డలేదు. ఆ తర్వాత నెమ్మదిగా సర్దుకు న్నాడు. నన్ను అర్థంచేసుకునే నీకు చెప్పకుండా ఎలా వుండగలనురా? అని అన్నాడు నావైపు చూస్తూ.

అందుకేగా ఇంతవరకూ చెప్పలేదు! బుంగమూతి పెట్టాను.

నన్ను క్షమించరా

ఛఛా ఏమిటామాటలు! నీ బాధలో నేనేమన్నా సహాయం చేయగలనేమో అనేకదురా నా ఆరాటం.

నీ మనస్సు నాకు తెలుసురా, అం దుకే నీకు చెప్తాను... అంతా చెప్పే స్తాను ..

అమ్మసంగతి నీకు తెలుసుగా? నన్ను కంటికి రెప్పలాపెంచింది. తన ప్రాణా లన్నీసహితం నా కోసం అర్పించటానికి సిద్ధంగానిలిచింది. నిజంగా నేను ఆమె కెంతో ఋుణపడివున్నాను. కానీ... కానీ అమ్మ నా శరీర రక్షణలోనే ఆనందం పొందింది గానీ నా మనస్సు లోకి తొంగి చూడలేకపోయింది... అందుకే... అందుకే... అందుకే నేను తప్పుచేయాల్సివచ్చింది. ఒక్కోసారి అని పిస్తుంది నీలాగా లెక్చరరుగానో ఎం దుకు కాలేకపోయానా అని! అమ్మ కోరికప్రకారం డాక్టర్నయితే అవగలి గాను కానీ నాకోరిక చెప్పుకోలేకపో యాను. నా బలహీనతవల్లే ఇప్పుడు నన్నునమ్ముకున్న ఒక నిండుమనిషిని కష్టాల్లోకి తోసేయాల్సివచ్చింది ...

నేను హౌస్ సర్జన్ గా వున్నప్పుడు ఒకనర్సుతో పరిచయం కలిగింది ఆమె పేరు నిర్మల పేరుకుతగ్గ ప్రవర్తన. డ్యూటీఅంటే గౌరవంవున్న ఆమె నడ వడికలు నన్ను ఆకర్షించాయి. మా పరిచయం అనురాగంలోకి మారింది- మేమిద్దరం పెళ్ళి చేసుకోవాలని నిశ్చ యించుకున్నాం. ఆ విషయం అమ్మకి ఎలా చెప్పాలో తెలియలేదు. ఎలాగో ఒకరోజు చెప్పేద్దామని ఒక నిశ్చయా నికి వచ్చేలోపల అమ్మ నా కోసం ఒక

[తరువాయి 21వ పుటలో]

**ఉచితంగా పొందండి**

మీరు ఆర్థికంగా ఇబ్బందిపడు తున్నారా?

మీరు అనారోగ్యంతో బాధపడు తున్నారా?

దానికి మీరుఉండే ఇల్లేకారణం

మీరు వ్యాపారంలో నష్టపో తున్నారా?

అందుకు కారణం, మీరునివసించే స్థలమే ఈదోషాలనిసృష్టిస్తుంది. క్రింది వారిద్వారా ఉచిత సేవ పొం దండి.

కాశీనాధుని సుబ్రమణ్యము

C/o చుక్కాని వారపత్రిక

## —అనూహ్యం

[18వ పుట నుండి]

లేడీడాక్టర్ని చూస్తూందని తెలిసింది నా పెళ్ళికి అప్పుడే తొందరేమిటమ్మా అన్నాను ధైర్యం తెచ్చుకుని ఆ ధైర్యంతోనే మా ఇద్దరి విషయం చెప్పేస్తే ఇంత దాకా వచ్చేది కాదేమో... ఒక రోజు నిర్మల వాళ్ళింటికి వెళ్ళాను. అప్పుడప్పుడూ వెళ్తూ వేవాణ్ణి... ఆరోజు నిర్మల చాలా బాగుంది. ఎందుకో ఎప్పుడూ లేంది నా మనస్సు నేను చెప్పినమాట వినలేదు ఆరోజు... మర్నాడు నిర్మలకి ముఖం చూపించలేక పోయాను. కానీ నా నిర్మల నన్ను తప్పుగా భావించుకోలేదు. మీ ఆనందమే నా ఆనందం ఈ జన్మకే కాదు ఎన్ని జన్మలైనా నేను మీదాన్నే అన్నది నన్ను ఓదారుస్తూ నా నిర్మల నా దేవత.. మావిషయం అమ్మకి తెలిసింది

హాస్పిటల్లో ప్రేమాయణం మొదలు పెట్టావుట? నేను చెప్పించిన చదువుకి మంచిఫలితమే దక్కిస్తున్నావు నువ్వు అని నన్ను మందలించింది అప్పుడు చెప్పేశాను. నిర్మలని తప్ప ఎవరినీ చేసుకోనని అమ్మ నా మీద అలిగి మనవూరికి వెళ్ళిపోయింది. నేను ఎంత బతిమిలాడి నా వినలేదు నన్ను తనదగ్గరికి రావద్దన్నది అది నాకు ఎంతటిశిక్ష ఏంచెప్పనురా.. ఆ రోజు నిర్మల హాస్పిటల్ కి రాలేదు. తనకోసం చూస్తున్న నాకు ఒక ఉత్తరం ఎదురయింది. నిర్మల ఆవూరు వదలి వెళ్ళిపోతున్నట్టు అమ్మకి వ్యతిరేకంగా నడుచుకోవద్దని తనకోసం వెదకవద్దని తన మీద ఒట్టు పెట్టుకుంది... అప్పుడు నేనేమైపోతానో నాకే తెలియనిస్థితి ఏర్పడింది... భగవంతుడు వున్నాడో లేడో తెలియదుగానీ, నా నిరీక్షణకి విసుగేసిందో, జాలేకలిగిందో మరి ఈరోజు నా నిర్మలని నాచెంత చేర్చాడు... కానీ... కానీ మళ్ళీ ఏంచేశాడో చూశావా? ఆయాక్సిడెంట్ అయింది ఎవరికో కాదు... ఎవరో కాదు... నారక్తం పంచుకుని పుట్టిన నాబిడ్డ...

రవి నాకు తెలియకుండానే నేను ఆరి చేశాను.

నువ్వువచ్చినప్పుడు నాదగ్గరవున్నది నానిర్మలే. నా కన్నీరు తుడిచేది ఆమె చల్లనిహస్తమే. తనకి ఇక్కడికి ట్రాన్స్ఫర్ అయిందిట ఆమె డ్యూటీలో చేరకముందే... నా బిడ్డ కారుకింద పడితే హాస్పిటల్ కి తీసుకువచ్చిందిట. డాక్టర్లు ఆమెను నా దగ్గరకు ముందుగాపంపి తర్వాత పేషంటుని తీసుకునివచ్చారు. ఆమె నా పర్మిషన్ కనివచ్చింది. ఆతురతగా వచ్చేసి నన్నుచూసి, అనాటి నుండీ దాచుకున్న కన్నీటిని నా ముందుంచింది... నాదేవతని... నా బిడ్డని ఆ స్థితిలో చూడటానికేనా నేను ఇన్నాళ్ళూ బ్రతికింది? చేతుల్లో ముఖం దాచుకుని బావురుమన్నాడు రవి నేనచేతనుణ్ణైపోయాను.

కొన్నిక్షణాలు ఇద్దరమూ ఏమీ మాట్లాడలేకపోయాం. తేలికయ్యాక రవీ, నిర్మలగారు ఇప్పుడూ...అనడగబోయాను రవిగబుక్కున లేచి జ్యోతి దగ్గరవుంది .. ఆఁ లేలే, నే నిప్పుడు నీకోసమేవచ్చాను! నిర్మలకి క్యారియర్ తీసుకు వెళ్ళాలి నువ్వుభోజనం చేద్దువుగాని లే లే అన్నాడు

నువ్వు భోజనం చేద్దువుగానిరా... నువ్వుచేస్తే నే నేనూచేస్తాను నిర్మల ఒక్కతేఉంది, అక్కడ

నీ నిర్మల ఇంక ఎక్కడికీ వెళ్ళదు— వెళ్ళలేదు—

నా జ్యోతిదగ్గర నేను ఉండాలిరా

క్షణంలో వెళ్ళిపోదాం నే నూ వస్తాను

గబగబా భోజనాలు ముగించి, క్యారియర్ సర్దించి హాస్పిటల్ కి వెళ్ళాం వాయు వేగంతో

మేమింకా జ్యోతి వున్నగది చేరుకోనేలేదు— పాపా జ్యోతీ అంటూ అరుపులు వినిపించాయి ఇద్దరం కంగారుగా పరుగు పెట్టాం— ఈ లోపలనే నర్సులు. డాక్టర్లు ఎదురుపడ్డవాళ్ళు హడావుడిగా తిరుగుతున్న వాళ్ళు డాక్టర్! మీకు ఇప్పుడే ఫోను చేయబోతున్నాము. మార్నింగ్ పేషెంటు పరిస్థితి ఏమీ బాగులేదు డాక్టర్ అంటూ కంగారు పడసాగారు

నో— అలాజరగటానికి వీల్లేదు— ఆపరేషన్ సక్సెస్ అవ్వాలి— అయితీరాలి— రవి, జ్యోతిమంచం దగ్గరకు ఒక్క అంగలో చేరాడు— రవినిచూసిన నిర్మల అమాంతం వాణ్ణి కరుచుకు పోయింది. బల్లిలా— రవి ఆమెను ఓదార్చి జ్యోతిని పరీక్షచేయసాగాడు—

ఏవేవో మందులు బలవంతానమింగిస్తున్నారు— ఇంజక్షన్లు చేస్తున్నారు— క్షణాలు గడుస్తున్నాయి ప్రతివాడిగుండెచప్పుడూ వినిపిస్తోంది అంత నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ కళ్ళుతెరిచి చూస్తున్న జ్యోతి పెద్దపెట్టున నవ్వింది— వెంటనే ఆనవ్వు ఆపేసి భయంకరంగా చూసింది అందరివైపూ— అలా చూసిచూసి కళ్ళుమూసేసుకుంది— జ్యోతీ రవి జ్యోతిమీద వాలిపోయాడు— నేను వాడి రెక్క పుచ్చుకుని లేవదీశాను

అయిపోయిందిరా అంతాఅయిపోయిందిరా రవి మాటలు వింటూనే నిర్మల కొంగు నోట్లో పెట్టేసుకుంది—

రవీ భయంతో పిలిచాను—

చాలా ప్రయత్నించానురా— నా కష్టం ఫలిస్తుందని ఆశించాను...ఒరేయ్ ఇంతవరకూ యాక్సిడెంట్సు ఇతరులెవ్వరికీ ఏదీకాకూడదని అమ్మ కోరుకుంటూ వచ్చిందో అది... అది నా జ్యోతికి...

రవీ వెక్కుతున్న రవి వైపుచూస్తూ స్తంభించిపోయాను నేను. ★